## జగన్ పని అయిపోయింది.. కాంగ్రెస్‌కు పునర్ వైభవం

### రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని అయిపోయిందని, వైకాపా మునిగిపోయే పడవ అని, కాంగ్రెస్ పార్టీకి పునర్‌వైభవం ప్రారంభమైందని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వైకాపా పట్ల తీవ్ర అసంతృప్తిలో ఉన్నా రని, రైతులు రగిలిపోతున్నారని ఆయన అన్నారు. మహిళలు మండి పోతున్నారని, నిరుద్యోగులు, కాంట్రాక్టర్లు కసితో ఉన్నా రన్నారు. రాష్ట్రం అప్పు, అవినీతి, అరాచక, మద్యం, జూద, డ్రగ్స్ బూతుల ఆంధ్రప్రదేశ్‌గా తయారైందన్నారు. జగన్‌కు ఓటమి ఫోబియా పట్టుకుందని, జగన్ సభలు వెలవెల పోతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి పునర్‌వైభవం ప్రారంభ మైదన్నారు. మొన్న కర్ణాటక, నిన్న తెలంగాణ, రేపు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారం చేపడుతుదని ప్రజలు అంటు న్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి స్వగృహ ప్రవేశం చేయవలసినదిగా వైకాపా శ్రేణులకు తులసిరెడ్డి పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే వైఎస్ఆర్ ఆశయమని, ఆ ఆశయ సాధనకు అందరు కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 11 ఫిబ్రవరి 2024


## భారీ ఎత్తున హర్యానా రాష్ట్రం మద్యం స్వాధీనం

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః**



పులివెందులలోని కనంపల్లె సమీపంలోని చెక్ పోస్టు వద్ద శనివారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా హర్యానా రాష్ట్రం నుండి అక్రమంగా తరలి స్తున్న మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ సుధాకర్ వెల్లడించారు. వివరాలిలా ఉన్నా యి.. కనంపల్లె చెక్‌పోస్టు వద్ద సిబ్బందితో కలిసి అర్బన్ సీఐ శంకర్‌రెడ్డి, ఎస్సై అరుణ్‌రెడ్డి, కడప స్పెషల్ బ్రాంచి ఎస్సై బి.శ్రీనివాసులురెడ్డిలు వాహనాలు తనిఖీ చేపట్టారు. కదిరివైపు నుండి వచ్చిన ఒక బొలెరో వాహనం, ఒక ఐషర్ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో అనుమతులు లేకుండా అధిక ధరలకు అమ్ముకునేందుకు అక్ర మంగా పెద్దఎత్తున హర్యానా రాష్ట్రానికి చెందిన మద్యం రవాణా చేస్తున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుండి 750 ఎంఎల్ పరిమాణం గల 390బాటిళ్లు, 180ఎంఎల్ పరిమాణం గల 575బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.5.50లక్షలు ఉంటుందన్నారు. పులివెందులకు చెందిన రాగిపాటి మహబూబ్‌బాషా, షేక్ సుబాన్, చావిడి నాగరాజు, అంబకపల్లెకు చెందిన బండి శ్రీనాథ్‌రెడ్డి, బాలయ్యగారిపల్లెకు చెందిన మాచిరెడ్డి మదన్ మోహన్‌రెడ్డి, మల్లేపల్లెకు చెందిన హరిక్రిష్ణ, వేల్పులకు చెందిన బండి ఓబుళరెడ్డిలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదల

### జిల్లా కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

**అన్నమయ్య ప్రతినిధి, ప్రభాతవార్త**

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానుం దని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి ఎన్ని కల నిర్వహణ సంసిద్ధతపై ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సమీక్షలో ఎన్నికల నిర్వహణపై కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకొని ఉన్నట్టు జిల్లా కలెక్టర్లు ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, సూచనలకు అనుగుణంగా పటిష్టంగా ప్రణాళిక లతో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ప్రధాన ఎన్నికల అధికార కలెక్టర్లకు సూచించి నట్టు తెలియవచ్చింది. అలాగే ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి మొదటి దఫా శిక్షణ ఇచ్చినట్టు పలు జిల్లాల కలెక్టర్లు ఎన్నికల ప్రధాన అధికారికి వివరించడం జరిగింది. పోలింగ్ కేంద్రాలన్నింటిలో విద్యుత్తు, టాయిలెట్లు, మంచినీటి వసతి తదితర మౌళిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కూడా కలెక్టర్లు తెలిపారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు కూడా కలెక్టర్లు తెలియజేశారు. అంతకు ముందు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ త్వరలో సాధారణ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యం లో ఎన్నికల నిర్వహణకు సిద్దంగా ఉండాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశిం చారు. ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. సిబ్బం దికి శిక్షణా కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో కనీస ప్రాథమిక సౌకర్యాలు, ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ, రవాణా తదితర సౌకర్యాలు పూర్తిస్థాయిలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లను ప్రధాన ఎన్నికల

### అడ్డు అదుపు లేకుండా

# తరలిపోతున్న ఎర్రమట్టి

### ప్రేక్షక పాత్ర పోషిస్తున్న రెవెన్యూ అధికారులు



**సిద్ధవటం,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**


ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడుచుకోవాలన్న,నియమాలను ధిక్కరిస్తున్న తీరు సిద్ధవటం మండలంలోని కణములో పల్లె గ్రామ సమీపంలో ఎర్ర మట్టిని తరలిస్తున్న తీరే నిదర్శనంగా మారింది కొద్దిరోజులుగా పగలు రాత్రి తేడానే లేకుండా ప్రభుత్వనియమ నిబంధనలు తుంగలో తొక్కి అడ్డు అదుపు లేకుండా టిప్పర్ల ద్వారా ఎర్ర మట్టిని తరలిస్తున్న రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని కడప రాజంపేట జాతీయ రహదారిలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు బహిరంగానే తెలుపుతున్నారు పేదవారికి ఉన్న చిన్న అవసరాలకు గ్రావెల్ కావాలన్నా ప్రభుత్వా నిబంధనలు తెలిపి అడ్డు చేప్పే రెవెన్యూ అధికారులు భారీ మొత్తంలో ఎర్రమట్టి తరలిపోతుంటే ఎందుకు ప్రభుత్వ నిబంధనలు గుర్తుకు రావటం లేదని మండల ప్రజలు ప్రశ్నార్థకంగా మారింది జాతీయ రహదారి పక్కన కనుమలోపల్లి సమీపంలో తరలిస్తున్న ఎర్రమట్టికి మాత్రం అవేమి ఉన్నట్లు లేవు ఒకవేళ ప్రభుత్వ అనుమతులు ఉంటే రాత్రి సమయాల్లో ఏవిధంగా తరలిస్తు న్నారని ఆ గ్రామ ప్రజలు తెలుపుతున్నారు ఎర్రమట్టి తరలించే ప్రాంతంలో నూత నంగా నిర్మించే జాతీయ రహదారి కోసం భూ సేకరణ జరిగినట్లు తెలుస్తున్నది జాతీయ రహదారి కేటాయించిన ప్రాంతంలో తరలించాలన్న అనుమతులు ఉన్నాయా లేవా అనేది తెలియ రావడం లేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే తప్ప ఎర్రమట్టి అక్రమ రావాణా ఆగేటట్లు లేదని ఆ గ్రామ ప్రజలు అటుగా పోతున్న ప్రయాణికులు బహిరంగానే తెలుపుతున్నారు.

# మహిళలకు ఆర్థిక సాధికారత కోసమే ఆసరా

### ఎమ్మెల్యే మేడా, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి

### రాజంపేట, నందలూరు మండలాల్లో చెక్కుల పంపిణీ




**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

రాష్ట్రంలో మహిళా సాధికారత కోసమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే ఆసరా కింద డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ అమలు చేసినట్లు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకే పాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాజంపేట మున్సిపాలిటి పరిధిలోని డ్వాక్రా మహిళలకు మంజూరైన నిధులను చెక్కు రూపంలో అందజేశారు. అలాగే నందలూరు మండలంలో డ్వాక్రా మహిళలకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కాచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపేం దుకు సిఎం ఆసరాగా నిలబడ్డారన్నారు. ఆర్థికంగా మహిళలు నిల దొక్కుకుంటే కుటుంబానికి ఆసరాగా ఉంటుందన్నారు. రుణ విముక్తులవుతా రన్నారు. కార్య క్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాం బాబు, వైస్ ఛైర్మన్ మర్రిరవి, వైకాపా నేతలు పసుపులేటి సుధాకర్, కృష్ణారావు, మనుబోలు వెంకటసుబ్బయ్య, వడ్డే రమణ, మునాఫ్, జాహిద్, నందలూరు మండలంలో జరిగిన కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఆనం నాగేంద్ర, జడ్పిటిసి ఉషాసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో డ్రైనేజి ద్వారా పరిశుభ్రత

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలో డ్రైనేజిని పరిశుభ్రంగా ఏర్పాటు చేసి వీధుల్లో ఎటువంటి మురికి ప్రాంతాలు లేకుండా నిర్మించాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక రైల్వేకోడూరు పట్టణంలోని పగడాలపల్లెలో ఉపసర్పంచ్ తోట శివసాయి నేతృత్వం లో 30 లక్షల రూపాయలతో డ్రైనేజి పనులను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైల్వేకోడూరు పట్టణంలో పరి శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తిస్థాయిలో డ్రైనేజి పనులను ఏర్పాటు చేశామని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విజయవంతంగా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. పట్టణంలో పురవీధుల్లో సిమెం టు రోడ్లు, డ్రైనేజి, పరిసరాల పరిశుభ్రతపై రైల్వే కోడూరు పంచా యతి సిబ్బంది చక్కటి అవగాహనతో ఉపసర్పంచ్ తోట శివసాయి నేతృత్వంలో జరుగుతున్నదని ఈ సందర్భంగా తోట శివసాయిని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అభినందించారు. రెడ్డివారిపల్లె గ్రామ పరిధిలోని త్రిమూర్తి నగర్‌లో జడ్‌పి నిధుల ద్వారా విజయవంతంగా తాగునీటి బోరును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కొంతకాలంగా నీటియెద్దడి త్రిమూర్తినగర్ లో జరుగుతున్నదని, వెంటనే జడ్‌పి నిధుల ద్వారా ఈ ప్రాంతానికి మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ పనులు ప్రారంభంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, అధ్యక్షులు సిహెచ్ రమేష్, వార్డుమెంబర్లు కరిముల్లా, ఆజాద్, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరాచక పాలనపై లోకేష్ శంఖారావం

### తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు

**రాయచోటి, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైసిపి ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు పూరించిన నాధమే శంఖారావం అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకే తెలుగుదేశం పార్టీ శంఖారావం అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారని, ఈ పర్యటనతో నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నారని తెలియజేశారు. ఇప్పటికే యువగళం పాదయాత్ర ద్వారా జగన్‌రెడ్డి ప్రభుత్వం అరాచకాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ప్రజలకు వివరించారని, నిరు ద్యోగంతో ఇబ్బందులు పడుతున్న యువతకి భరోసానిస్తూ పాదయాత్ర సాగించారని, నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా జగన్‌రెడ్డి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై ఆరాచక పరిపాలనపై నారా లోకేష్ గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారని, వైఎస్ఆర్‌సిపి నేతల అవినీతి అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు దాదాపు 3,132 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగించారని ఈ సందర్భంగా జగన్ మోహన్‌రాజు తెలియజేశారు. నారా లోకేష్ శంఖారావం ద్వారా పార్టీ కార్యకర్తలకు మరింత చేరువయ్యేలా చేస్తుం దని, కార్యకర్తలు నేరుగా తమ అభిప్రాయాలను యువ నేత లోకేష్‌తో పంచుకునే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. శంఖారావం యాత్ర ద్వారా పార్టీ ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి నారా లోకేష్ చేరువ అవుతారని ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తం గా అన్ని గ్రామాలలో, పట్టణాల్లో పర్యటించారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి ఇప్పటికే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని జగన్‌మోహన్ రాజు జోష్యం చెప్పారు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి

### పోలీసుల అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్






**కడప క్రైం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీసు అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి సంఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందో బస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో కడప, కమలాపురం అసెంబ్లీ నియోజక వర్గాల పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళి కపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాల పట్ల పోలీసు అధికారులు అప్రమత్తం గా ఉండాలని గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఘర్షనలకు తావులేకుండా చూడాలన్నారు. ఏవైనా సంఘటనలు జరిగి నప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్వీ కృష్ణారావు, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, సెక్టార్ పోలీసు ఆఫీసర్లు, ప్రత్యేక బ్రాంచ్, ఎన్నికల సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారిగా

# బాధ్యతలు చేపట్టిన శివప్రకాశ్‌రెడ్డి

**రాయచోటి, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :**



శనివారం ఉదయం అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారిగా యు. శివప్రకాశ్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. గూడూరు ఉప విద్యాశాఖ అధికారిగా పని చేస్తున్న ఆయనను అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారిగా బదిలీ చేయగా శనివారం ఆయన రాయచోటిలోని జిల్లా విద్యాశాఖ ప్రధాన కార్యాలయంలో పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘం నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన శివప్రకాశ్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలతో, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా సమస్యలు తీర్చుటకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అందుకు సిబ్బంది, సంఘ నాయకులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నూతన జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది ఏడి ప్రసాద్‌బాబు, సీనియర్ సహాయకులు రాఘవ, సర్వశిక్ష అభియాన్ సెక్టోరియల్ అధికారులు, పలువురు అధికారులు ఉన్నారు.


-: లోపలి పేజీల్లో :-

**ఐఆర్ ప్రకటించాలి**
ఎస్‌టిఎఫ్
2లో

**అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి**
2లో


# సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాజెక్టుల తయారీ

### యూనివర్శిటి అసోసియేట్ ప్రొపెసర్ మోహన్‌బాబు

**మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎన్నో కొత్త రకాల ప్రాజెక్టులను తయారు చేయవచ్చునని శ్రీ విద్యానికేతన్ యూనివర్శిటి ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొపెసర్ మోహన్‌బాబు, డాక్టర్ టివిఎస్ గౌతం ప్రసాద్‌లు తెలిపారు. శనివారం పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రయోగాత్మక ప్రదర్శన ప్రాజెక్టు ఎక్స్ పో-2024 నేషనల్ లెవల్ ప్రాజెక్టు ఎగ్జిబీషన్‌అండ్ పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యతతో కూడిన విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం పనిచేయాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడు తూ సమాజానికి ఉపయోగపడే కొత్త కొత్త ప్రాజెక్టులను తయారు చేసి ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల టెక్నికల్, నాన్‌టెక్నికల్ ప్రాజెక్టులను ప్రదర్శించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీ ష్‌బాబు, విభాగాదిపతులు కన్వీనర్ గంగాధర్‌రెడ్డి,అధ్యాపకులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో ఇసుక దందా : సిపిఎం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



జమ్మలమడుగు పెన్నా పరిసర ప్రాంతాల్లో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతుందని సీపీఎం పట్టణ కార్యదర్శి జి.ఏసు దాసు పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని ఎన్జీవో హోం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా జమ్మల మడుగు పట్టణంలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమంగా కొందరు అధికార పార్టీ నాయకులు ఇసుకను తరలిస్తూ దందాను కొనసాగిస్తున్నారని తెలిపారు. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఇసుక దందాపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ నాయకులు ఏసుదాసు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జమ్మల మడుగు సీపీఎం కమిటీ సభ్యులు దాసరి విజయ్, ఆదాం పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనల కరపత్రాలు పంపిణీ

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



యువత విద్యార్థులు మోటారు బైకును అతి వేగంగా నడిపి ప్రమాదాలకు గురి కాకూడదని విద్యా సాధన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పఠాన్ మన్సూర్ అలీఖాన్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం కోఆపరేటీవ్ కాలనీలో మన్సూర్ అలీఖాన్, చేతుల మీదుగా కర పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆర్ఆర్ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, యువత పాల్గొన్నారు.

## డబ్బులు కొట్టు.. సర్వే చేస్తా

– ఓబులవారిపల్లె మండల సర్వేయరు తీరు..

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ఓబులవారిపల్లె మండలంలోని 22 పంచాయతీల్లో కూడా నిరుపేద అయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇప్పుడు ఉన్న మండల సర్వేయరు భవాని ఏ మాత్రం పేదల భూ సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తూ బడా నాయకులకు రాజకీయ నాయకులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి పనులు చేస్తూ పేద ప్రజలకు పనులు కావాలంటే డబ్బులు కొడితే తప్ప పని జరిగడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై భారత కమ్యూ నిస్టు పార్టీ నాయకులు తహసీల్దారుకు అర్జీలు ఇచ్చినా తహసీల్దారు మాటను కూడా లెక్కచేయకుండా ఇప్పుడు ఉన్న మండల సర్వేయరు భవాని బడా నాయ కులు ఎవరైనా డబ్బులు పనులు చేస్తోందని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సర్వేయరుపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐగా మేము హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మల్లేష్, హరీష్ పాల్గొన్నారు.

## ఇబ్బందులు పడుతున్న దుకాణాదారులు

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



కడప నగరం అభివృద్ధి జరగడం సంతోషంగా ఉందని కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా పేర్కొన్నారు. కడప నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి మున్సిపల్ అధికారులు చేపట్టిన అభివృద్ధిని తప్పు పట్టడం లేదని కానీ అంగళ్ల ఎదుట గుంతలు తవ్వేసి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కృష్ణా సర్కిల్ నుంచి మాచుపల్లి బస్టాండు సర్కిల్ వరకు అభివృద్ధి పేరుతో రోడ్లు తవ్వేసి గాలికి వదిలేయడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణా దారుల యజమానులు దుకాణాలకు అద్దె కట్టుకోలేకపోతున్నారు. యాకూబ్ సాహెబ్ మసీదు, ప్రహరీగోడ కూల్చి నాలుగు నెలలు అవుతున్నా కనీసం మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ ప్రహరీగోడ కూల్చడం వల్ల కుక్కలు, పందులు, జీవాలు మైదానంలోకి వెళ్తున్నాయన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు రోడ్ల మరమ్మతు పనులను చేపట్టి యాకూబ్ సాహెబ్ మసీదు ప్రహరీ గోడను పున: నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గంగమ్మదేవత ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు దరఖాస్తులు ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయం ధర్మకర్తల మండలి సభ్యులకు దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దేవాలయ ధర్మాదాయ కర్నూలు ఉప కమిషనర్ గురుప్రసాద్ నోటిఫి కేషన్ విడుదల చేసినట్లు ఆలయ ప్రత్యేక అధికారి రవీంద్రరాజు శనివారం తెలిపారు. ఈ మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి గంగమ్మ ఆలయ కార్యాలయానికి నూతన నియామక ఉత్తర్వులు వెలువడ్డాయని 20 రోజులలోపు సభ్యులు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని రవీంద్రరాజు తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న వారు దేవాదాయ ధర్మాదాయ కర్నూలు ఉప కమిషనర్ కార్యాలయంలో అంద జేయాలని ప్రత్యేక అధికారి రవీంద్రరాజు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీసత్యనారాయణ స్వామి పూజలు

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని జగనన్న ప్రభుత్వం కలకాలం వర్ధిల్లాలని ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని తలంచి శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసినట్లు కార్పొరేటర్ సూర్యనారాయణ రావు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, నగర మేయర్ సురేష్‌బాబుతో పాటు ఇతర కార్పొరేటర్లు, నగర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం అతిథులు సూర్యనారాయణరావు ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరిం చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సూర్యనారాయణరావు మాట్లాడుతూ తమ పిలుపును అందుకొని పూజల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాతో పాటు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబుతో పాటు ఇతర అతిథులకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సూర్యనారాయణరావు సతీమణి, మాజీ కార్పొరేటర్ ఉషారాణి, సీపీసీ సిటీ కేబుల్ ఎండీ కొత్త ఉదయ్‌కిరణ్, కొత్త శరణ్యతో పాటు సిటీ కేబుల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెల్లాల శ్రీసంజీవరాయస్వామి మూలవిరాట్ దర్శనం ఫిబ్రవరి చివరి వరకే

రాజుపాళెం.ఫిబ్రవరి10,ప్రభాతవార్త

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీసంజీరాయస్వామి ఆలయం పుణ:నిర్మాణంలో భాగంగా 28, 29వ తేదిలలో బాలాలయం పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయనిర్వహణ అధికారి నరసయ్య తెలిపారు. శ్రీసంజీవ రాయస్వామి మూలవిరాట్‌కు 28వతేది నుండి దర్శనం,పూజలు ఉండవని ఆయన తెలిపారు. భక్తులు ఉత్సవమూర్తులకు యధావిధిగా దర్శనం పూజలు చేసుకోవచ్చని తెలియజేశారు.

## ఐఆర్ వెంటనే ప్రకటించాలి

– ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త




ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయు లకు 35శాతం ఐఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం ఎస్‌టీఎఫ్ కడప జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఉద్యోగ ఉపాధ్యాయులకు సకాలంలో పీఆర్సీ అమలు చేస్తామని చెప్పడం జరిగింది. కానీ సకాలంలో పీఆర్సీ అమలు చేయక పోగా 11వ పీఆర్సీ బకాయిలు కూడా ఇంత వరకు చెల్లించకపోవడం ఉపాధ్యాయులకు ఏ విధంగా న్యాయం చేస్తుందో ప్రభుత్వం చెప్పాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన రూ.20వేల కోట్లు బకాయిలు ప్రభుత్వం ఎప్పుడు చెల్లిస్తుందని డిమాండ్ చేశారు. డీఎస్సీ–2024 నోటిఫికేషన్‌లో అప్రెంటీస్ విధానాన్ని తిరిగి ప్రభుత్వం ప్రవేశ పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 23 వేల ఉపాధ్యాయ ఖాళీలతో మెగా డీఎస్సీని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల మురళీ, జిల్లా గౌరవాధ్య క్షులు ఆవుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర, గౌరవ సలహాదారుడు క్రిష్టఫర్‌జాన్, జిల్లా కార్యదర్శులు రాజ గోపాల్‌రెడ్డి, సలాం, నాగరాజు, చంద్రశేఖర్, మదన్‌రెడ్డి, రెడ్డమ్మ, జ్యోత్స్న, విద్యాసాగర్, రవిశంకర్ పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన విద్యార్థులు

వేంపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఉన్న మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్నదానం చేశారు. శనివారం జిల్లా పరిసత్ బాలుర ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిసె ంట్ శ్రీనివాసులు పుట్టినరోజును పురస్కరించుకుని రాజీవ్‌నగర్‌కాలనీలోని అనాథ వృద్ధుల మధ్య 10వ తరగతి విద్యార్థులు కేకు కట్ చేశారు. అలాగే అనాథ వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులందరు కలిసి తన పుట్టినరోజు వేడుకలను అనాథ వృద్ధుల సమక్షంలో చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. విద్యార్థులు సేవాతత్పరతతో ముందుకు వెళ్లి అనాథ వృద్ధులకు కడుపునిండా అన్నంపెట్టడం హర్షణీయమన్నారు. ఇంతటి సంతోషం ఎన్నడూ కలగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు కుటుంబ సభ్యులు, విద్యార్థులు సల్మాన్, అహమ్మద్, అబ్బుఉసేన్, ఇర్షాద్, గురుప్రసాద్, మదన్, జశ్వంత్, నవీన్, చందు, జుబేర్, రోహిత్, కుటుంబ సభ్యులు సన్న, ధనుష్, కృష్ణ, దివ్య, కరిష్మ, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

## 12న వీరభద్రుడి కల్యానం

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః

పులివెందులలో వెలసిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఈనెల 12న సోమవారం శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. 13న మంగళవారం మహాకుంభ నివేదన కార్యక్రమం ఉంటుందని, మధ్యాహ్నం నుండి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. భక్తాదులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

## నేడు సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః

పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిన్నప్ప మదనపల్లెకు చెందిన సూర్య డ్యాన్స్ అకాడమీ చిన్నారులచే జానపద, శాస్త్రీయ గీతాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జిల్లాలోనే అగ్రస్థానంలో రామాపురం డ్వాక్రా సంఘాలు

రామాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లాలో రామాపురం మండలంలో డ్వాక్రా సంఘాలు జిల్లాలోని 90శాతం అభివృద్ధి దశలో అగ్రస్థానం నిలిచిందని రామాపురం వెలుగు ఏపీఎం దేవ సేన అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ తాను రాకముందు సంఘాలు బలహీనంగా ఉన్నాయని రామా పురం వచ్చాక మరింత అభివృద్ధి దశలో పెరిగాయన్నారు. మండలంలో 740 గ్రూపులు ఉన్నాయి. అన్ని ఖచ్చితంగా పని చేస్తున్నాయన్నారు. అన్ని గ్రూపులకు రూ.13.13కోట్లు శ్రీనిధి కింద 258 గ్రూపులకు రూ.6.25కోట్లు, ఉన్నతి ఎస్సీ, ఎస్టీ పథకానికి 31 సంఘాలకు రూ.4.75 కోట్లు జగనన్న తోడు కింద 235 సంఘాలకు రూ.2.35కోట్లు హౌసింగ్‌లోను కింద 1221 సభ్యులకు రూ.4.25 కోట్లు బ్యాంకుల ద్వారా రుణాలు 592 గ్రూపులకు రూ.34.15కోట్లు బ్యాంకు రుణాలు ఇలా అన్ని విధాలుగా సకాలంలో రుణాలు తిరిగి చెల్లించడంతో జిల్లాలోనే రామాపురం డ్వాక్రా సంఘాలు అగ్రస్థానంలో నిలిచిందన్నారు.

## కడప ఉక్కు కోసం భూపేష్ పాదయాత్ర

జమ్మలమడుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

కడప జిల్లా వాసుల చిరకాల స్వప్నం కడప స్టీల్ ప్లాంట్ నిర్మా ణం త్వరగా పూర్తి చేయాలని అబద్ధ పు హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్‌రెడ్డి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా నారాపుర వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉక్కు ఫ్యాక్టరీ కోసం వేలాది మంది నాయకులు, కార్యకర్తలు కలిసి పాదయాత్ర చేపట్టారు. దారి పొడవునా నాయకులు, కార్యకర్తలు భూపేష్‌కు బ్రహ్మరథం పట్టారు. అనంతరం విలేకరులతో భూపేష్ మాట్లాడుతూ సీఎం జగన్ జమ్మలమడుగులో ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసి ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్ట దంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా వారి పట్ల ఏమాత్రం ఆసక్తి కనపరచకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నెలూరు నుంచి దానవుల పాడు మీదుగా పాదయాత్ర కొనసాగించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, శివనాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు పొన్నతోట శ్రీనివాసులు, మల్లికార్జున, జంబాపురం రమణాంరెడ్డి, జనసేన జమ్మలమడుగు మండల అధ్యక్షులు అల్లం సూర్య నారాయణ, నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున, వేలాది సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కిశోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



కలికిరి–కలకడలోని హేమాంబరాచారి కల్యాణ మండపంలో శనివారం జరిగిన వివాహానికి టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. మర్రికుంటపల్లె పంచాయతీకి చెందిన వరుడు నరేష్, పత్తేగడపల్లెకు చెందిన వరూధిని జమున కుటుంబాలు కిశోర్‌కుమార్ రెడ్డికి ముఖ్య అనుచరులు కావడంతో ఆయన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట రాజం పేట టీడీపీ జిల్లా ఉపాధ్య క్షులు వాసనూరి చంద్రశేఖర్, మర్రికుంటపల్లె పంచా యతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, టీడీపీ సీనియర్ నాయకులు చిన్నరెడ్డయ్య, మర్రికుంటపల్లె పంచాయతీ టీడీపీ అధ్యక్షులు వెంకటపతి, సీనియర్ నాయకులు హేమాంబర్, వెంకటపతి, కొటాల చెల్లయ్య, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ జోలికి వెళితే కఠిన చర్యలు:సీఐ

ముద్దనూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చింత కుంట గ్రామంలో శనివారం సీఐ దస్తగిరి ముఠా కక్షలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. కడప జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్ ఆదేశాల మేరకు ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు ముఠాకక్షలు మాని శాంతియుతంగా జీవించాలన్నారు. గతంలో ముఠా కక్షల వలన కొందరి జీవితాలు అర్ధాంతకరమై, కొందరు శిక్షలు అనుభవిస్తు న్నారని, రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఎటువంటి గొడవలకు పాల్పడకుండా ఉండాలన్నారు. ఇటివల చర్చి విషయంలో కోర్టు ఇద్దరు యువకులకు జీవిత ఖైదు శిక్ష విధించిందని, ఎవరైన ముఠా గొడవలను ప్రోత్సహించిన, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని సూచించారు. మండల ప్రజలు తమకు ఏ సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

– సీఐ ఆర్.మోహన్

కలికిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని పంచాయతీలలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కలికిరి సీఐ ఆర్.మోహన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పల్లవోలు, మహల్ పంచాయతీలలో సీఐ పర్యటించి ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై ప్రజలకు అవగా హన కల్పించారు. వాహనాలున్న ప్రతి ఒక్కరూ వాటి పత్రాలతో పాటు లైసెన్సు కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో సోదర భావంతో ప్రతి ఒక్కరూ మెలగాలని ఏమైనా సమస్యలుంటే తమను సంప్రదించాలన్నారు. సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, కానిస్టేబుళ్లు, చైతన్య, మునిరత్నం, హోం గార్డు నిజాముద్దీన్ పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులు పరిశీలించిన తహసీల్దారు

కలికిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని మొరంకిందపల్లె పంచాయతీలో శనివారం తహసీల్దారు విజయకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూతుల్లో ఉన్న సౌకర్యాలపై ఆరా తీశారు. పోలింగ్ బూతులలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెవెన్యూ సిబ్బందిని, బీఎల్‌ఓలను, సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. కొత్త ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్లకు రెవెన్యూ సిబ్బంది అవగాహన కల్పించాలని తహసీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గంలో గత పది సంవత్సరాలలో ఎలాంటి అభి వృద్ధికి నోచుకోలేదని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరితరెడ్డి విమర్శించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో నిర్వహించిన బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రతి ఇంటికి వెల్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రజా సంక్షేమ పధకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఏ ప్రాంతంలో చూసిన దుర్గంధం, దోమలు, పాడైపోయిన రోడ్లు, పనిచేయని వీధిలైట్లు ఇలా సమస్యల వలయంగా మారి, ఎమ్మెల్యే పాలనలో అభివృద్ధికి దూరమైందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రొద్దుటూరు ఇంచార్జ్ డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డికి ఓటు వేసి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో 3వ వార్డు సుబ్రమణ్యం, రాజా, హోటల్ మధు, పొట్టిపాటి గంగాధర్, మాజీ కౌన్సి లర్ భాగ్యమ్మ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్త గిరయ్య, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, పట్నం మాబాష, గగ్గుటూరి గౌస్ మొహీద్దీన్, కమాల్‌బాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ అధికారం చేపట్టి ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి సాధించామని ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం మున్సిపల్ పరిధి లోని 24వ వార్డులో 50లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, కాలువల నిర్మా ణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైయ స్సార్ కాంగ్రేస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు ప్రొద్దు టూరు నియోజికవర్గంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడంలో సఫలీ కృతమయ్యామని తెలిపారు. పట్టణ పరిధిలో ప్రతి వార్డులో సీసీ రోడ్లు, కాలు వల నిర్మాణం ప్రతిరోజు త్రాగునీరు తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ది చేకూర్చామన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో ప్రతి పేద కుటుంబానికి కనీసం నాలుగు పధకాల లబ్ది చేకూరిందన్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు రుణమాఫి, 45ఏళ్ల మహిళలకు ఆర్ధిక చేయూత అందిస్తూ 18750 సంవత్సరం వారి ఖాతాలలో వేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు 600కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేశామన్నారు. కానీ ప్రతిపక్ష నాయకులు ఎలాంటి అభివృద్ధి జరగలేదు అనడంలో అర్ధం లేదన్నారు. అభివృద్ధి ఏమిటి ప్రతిపక్ష నాయకులు స్పష్టం చేయాలన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి రాష్ట్రంలో ఏ మేర కు జరిగిందో ప్రజలకు తెలుసు అన్నారు. వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీకి మరోసారి ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రంలో కానీ ప్రొద్దుటూరు నియోజికవర్గంలో కానీ మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కౌన్సిలర్లు షేక్ కమాల్‌బాష, వరికూటి ఓబుల్ రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, పాతకోట వంశీధర్‌రెడ్డి, పిట్టా బాలాజి, జీలాని, సత్యం, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, వైసిపి నాయకులు నూరి, హితాయత్ పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

రాజుపాళెం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త

మండల పరిధిలోని వాసుదేవపురం గ్రామంలో శనివారం అక్రమంగా మద్యం అమ్ముతున్న అబ్రహాం ను యస్ఐ తులసినాగప్రసాద్ అరెస్టు చేసి అతని వద్దనుండి 12 మద్యం బాటిళ్ళు,12 బీరు బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాలలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా, మద్యం సేవించి అసభ్యకరంగా ప్రవర్తించినా, చట్టవ్యతిరేక చర్యలకు దిగినా కఠన చర్యలు తప్పవని యస్ఐ హెచ్చరారు.

## గొప్ప విద్యాసంస్థగా ఏఎఫ్ఏయూ

ఆచార్య హేమచంద్రారెడ్డి

వైవీయూ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త




కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయం 4వ వార్షికోత్సవ వేడు కలు శనివారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య బానోతు ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి, గౌరవ అతిథిగా వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్ విచ్చేయగా విద్యార్థులు ఘనంగా స్వాగ తం పలికారు. అనంతరం విశ్వవిద్యాలయంలో అతిథులు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్కల్ప్చర్, పెయింటింగ్, అనిమేషన్, కళాకృతులు, ఫొటోగ్రఫీ ప్రదర్శనను వారు ప్రారంభించి తిలకించారు. అనంతరం నిర్వహించిన 4వ వార్షికోత్సవ వేడుకలను అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య కె. హేమ చంద్రా రెడ్డి మాట్లాడుతూ 2020లో ఏర్పాటైన విశ్వవిద్యాలయం అతి తక్కువ సమ యంలోని చక్కటి ప్రగతి సాధించిందన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులను ఎప్పటి కప్పు డు విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్ ఏయూ వీసీ ఆచార్య బానోతు ఆంజనేయప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఆహ్లాదకరమైన వాతావరణంలో నడుస్తోందన్నారు. ప్రత్యేక కోర్సులు కలిగిన విశ్వ విద్యాలయాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా విద్యార్థులు సగం విజయం సాధించారని, విద్యార్థులు బాగా చదువుకుని తాము ఎంపిక చేసుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఉన్న వసతులు, సౌకర్యాలతోనే విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించారన్నారు. అనంతరం వివిధ కాంపిటేషన్స్, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాం స్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య వెంకట సుబ్బయ్య, కంట్రోలర్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ పవన్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలి

ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి




వైవీయూ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి విద్యార్థి ఉన్నత విద్య చదవాలని వారి ఉజ్వల భవిష్యత్తు అత్యున్న తంగా ఉండాలని, సమకాలీన ప్రపంచంలో నైపుణ్యత గల యువత తయారవ్వాలని ఆకాం క్షించి రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్క రణలు తీసుకు వచ్చిందని అంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.. హేమచంద్రారెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం పీజీ కళా శాల ప్రధానాచార్యులు ఎస్. రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన "స్టూడెంట్స్ ఇంటరాక్టివ్ సమావేశం " విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని తాళ్లపాక అన్నమాచార్య సేనేట్ హాల్లో నిర్వహించారు. ఆచార్య కె.. హేమ చంద్రారెడ్డి మాట్లాడుతూ నాలుగు శాతం జిడిపిని విద్య రంగానికి ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్య చదవాలని ఆకాంక్షతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రగతిని వివరించారు. ఉన్నత విద్యారంగం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత శ్రద్ధ ఉందన్నారు. కులసచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమ చంద్ర రెడ్డి విద్యారంగా అభివృద్ధికి చేస్తున్న కృషి కొనియాడ తగిందని వివరిస్తూ ఆయన ప్రొఫైల్‌ను సభ ముందు ఉంచారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి సమన్వయం చేశారు. అనంతరం విద్యార్థులతో ఆచార్య హేమ చంద్రారెడ్డి జరిపిన చర్చ కార్యక్రమంలో సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థుల విజ్ఞాపనలను ఆహ్వానించి ప్రయోజనకర నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విశ్వవిద్యాలయం తరపున చైర్మన్ ను సత్కరించారు. కార్యక్రమంలో ఉప ప్రధానాచార్యులు పిఎస్ షావలి ఖాన్, డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ కులసచివులు ఆచార్య సురేంద్రనాథ్ రెడ్డి, సీడీసీ డీన్ ఆచార్య రఘుబాబు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, అకడమిక్ కన్సల్టెంట్స్, రీసెర్చ్ స్కాలర్స్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిష్ ఆంధ్ర శాఖను ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా ఏర్పాటుచేసిన ఏపి ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఆంధ్ర ప్రొద్దుటూరు శాఖను శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. స్థానిక కొర్రపాడు రోడ్డులోని భగత్‌సింగ్ కాలనీ సమీపంలో ఏర్పాటైన ఫిష్ ఆంధ్ర ప్రొద్దుటూరు బ్రాంచి నిర్వాహకురాలు నల్ల బోతుల విజయరాణి, కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఫిష్ ఆంధ్ర రెస్టారెంట్‌లో నాణ్యమైన సీ ఫుడ్ సంబంధించిన బిర్యాని, స్టార్టర్స్, డ్రై ఐటమ్స్, టిక్కాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఉద్దేశంతోనే ఈ ఫిష్ ఆంధ్రను ఏర్పాటుచేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ, వసంతరావు పాల్గొన్నారు.

## నాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించి నా భూమిని ఇప్పించాలి

– బాధితుడు ప్రవీణ్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరుకు చెందిన కౌన్సిలర్ గరిషపాటి లక్ష్మీదేవి బారి నుంచి తనకు రక్షణ కల్పించి తాను పోగొట్టుకున్న భూమిని తనకు ఇప్పించాలని బాధితుడు ప్రవీణ్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో తాను నివాసానికి గాను 3 సెంట్లు స్థలం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అయితే తాను కొన్న స్థలానికి సంబంధించిన దొంగ పత్రాల ద్వారా స్థలాన్ని అమ్మారని వెలుగులోకి వచ్చిందన్నారు. ఈ క్రమంలో తమకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని కోరారు. ఓ కౌన్సిలర్ తనకు న్యాయం చేస్తుందని సమస్యను తెలపడం జరిగిందని అందుకు ముందుగా నగదును చెల్లించాలని సూచిస్తూ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందన్నారు. తాను తొలుత తన డాకుమెంట్లు క్యాన్సిల్ చేసి తను చెల్లించిన డబ్బు అయినా తనకు ఇప్పించాలని కోరారు. అయినప్పటికీ ఆమె రాజకీయ ఒత్తిడితో తననే బెదిరించారని వారి నుంచి తనకు ప్రాణ హాని ఉందపీ తనకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

# కాంగ్రెస్‌లో మైనార్టీలకు 25 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి

## రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా



మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో 25 ఎమ్మెల్యే సీట్లు మైనార్టీలకు కేటాయించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె.బాషా తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం విజయవాడలోజరిగిన కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో జాతీయ ముస్లిం మైనార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ రఫిక్‌అహ్మద్, ఇన్‌చార్జ్ విజయరాజు, మైనార్టీ ఛైర్మెన్ దాదాగాంధీ పాల్గొన్నారన్నారు.సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సీట్లతో పాటు ఏడు రాజ్యసభ సీట్లు కేటాయించాలన్నారు. మైనార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కులమతాలకు అతీతంగా అందరూ సహకరించాలన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో ముస్లింలు అత్యధికంగా ఉండడం వల్ల ఎమ్మెల్యే అభ్యర్థి స్థానాన్ని ముస్లింలకే కేటాయించాలన్నారు. ప్రతి జిల్లాలో ఛైర్మెన్ పర్యటించి ముస్లింల స్థితిగతులను తెలుసుకొని పార్టీలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించి గెలిపించాలన్నారు.

# మంత్రిని కలిసిన మదనపల్లె నాయకులు



మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ ఘనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం రామాచార్లపల్లెకు చెందిన కత్తి మంజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆయనతో పాటు మున్సిపల్‌వైస్‌ఛైర్మెన్, పుంగనూరు నియోజకవర్గ అబ్జర్వర్ జింకా చలపతి కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలిపొందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి సూచించినట్లు తెలిపారు. మళ్ళీ వైకాపా అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగుతాయని ప్రజలకు వివరించాలన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలే జనసేనకు ఆదరణ

## నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు



మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలే జనసేన, తెలుగుదేశం పార్టీలను ఆదరిస్తాయని నియోజకవర్గ నాయకులు శ్రీరామరామాంజనేయులు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనితలు తెలిపారు. శనివారం వారు పట్టణంలోని మాయాబజార్, గొల్లపల్లెరోడ్డు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. తొలుత రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన దారం అనితను నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలతో కలసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి, జనసేన ఉమ్మడిగా పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో మార్పు జరిగితేనే ప్రజలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్, కొనిదల శంకర్‌బాబు, కోటకొండ చంద్రశేఖర్, ఆకుల శంకర, అశ్వర్థరాయల్, ధరణి, కుమార్, సోనూ, సుప్రీం హర్షం, నవాజ్, పద్మావతి, జనసేన, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీకి రాజీనామా

పీలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః



రాజంపేట పార్లమెంటరీ బాజాపా కన్వీనర్‌గా పనిచేస్తున్న కేవిపల్లె మండలం తిమ్మాపురంకు చెందిన తిమ్మాపురం రఘునాథరెడ్డి బాజాపాకు పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. శనివారం పట్టణంలో కేవీఆర్ లాడ్జిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల తమ పదవికి న్యాయం చేయలేకపోవడంతో బాజాపా నుంచి వైదొలగుతున్నట్లు తెలిపారు. త్వరలో తమ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానన్నారు.

# టీడీపీ అభిమాని కుటుంబానికి ఆర్థికసాయం



వేంపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని క్రిష్టియన్ కాలనీకి చెందిన టీడీపీ అభిమాని బండి రవికుమార్ కుటుంబానికి ఆర్థికసాయం అందించినట్లు ఆ పార్టీ మండల కన్వీనరు రామమునిరెడ్డి అన్నారు. శనివారం టీడీపీ నేతలతో కలిసి మృతిచెందిన బండి రవి సతీమణి సునీతకు రూ.లక్ష నగదును ఆయన అందించారు. ఈసందరభ్ంగా రామమునిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని క్రిష్టియన్ కాలనీలో నివాసం ఉంటున్న బండి రవికుమార్ ఆటోడ్రైవరుగా జీవనం సాగిస్తుండేవాడని, ఆర్థిక సమస్యల కారణంగా మృతిచెందారన్నారు. టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అప్పట్లో రవికుమార్ మృతదేహాన్ని సదర్శించి ఆ కుటుంబానికి అండగాఉంటామని భరోసా ఇచ్చారన్నారు. మృతునికి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని, చలించిన ఇన్‌ఛార్జి బీటెక్ రవి పిల్లల పేరు మీద రూ.లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని సూచించినట్లు చెప్పారు. ఆ మొత్తాన్ని తన చేతుల మీదుగా కుటుంబానికి అందించామన్నారు. అంతేకాకుండా టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మృతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మహమ్మద్ షబ్బీర్,ఎన్ఎస్ దర్బార్, ఎస్‌పి జయచంద్రారెడ్డి, తెలంగాణ వలి, వీరభద్ర, ఈశ్వరయ్య, మహమ్మద్, నాగభూషణం, వేమకుమార్, రెడ్డికిశోర్, నాగసుబ్బయ్య, మడకశ్రీను, డక్కా రమేష్, జబీవుల్లా, షరీఫ్, చెంద్రాయుడు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం బోల్తా

## ఎనిమిది గొర్రెలు మృతి



మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

గొర్రెలను తరలిస్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తాపడి ముగ్గురు గాయపడగా, ఎనిమిది గొర్రెలు మృతి చెందిన సంఘటన శనివారం మదనపల్లెలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మదనపల్లె రూరల్ మండలం బోడిమల్లదిన్నెకి చెందిన రామయ్య(65) బండకాడపల్లెలో గొర్రెలను కొనుగోలు చేశారు. ఈ గొర్రెలను స్వగ్రామానికి తరలించడానికి సైపుల్లాఖాన్ చెందిన బొలెరో వాహనం మాట్లాడుకోవడం జరిగింది. ఈ వాహనంలో రామయ్యతో పాటు సలుపులఖాన్(60) బాషాఖాన్(28)లతో మదనపల్లెకు వస్తుండగా పుంగనూరు రోడ్డు వైజంక్షన్‌లో అదుపుతప్పి బోల్లాపడింది. ఈ ఘటనలో ముగ్గురు గాయపడగా, వాహనంలో ఉన్న ఎనిమిది గొర్రెలు ృతి చెందాయి. గాయపడిన వారిని మదనపల్లెజిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయించారు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన డీఈఓను కలిసిన పీలేరు ఎస్టీయూ నాయకులు



పీలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః

జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శివప్రకాష్‌రెడ్డిని పీలేరు ఎస్టీయూ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయూ ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు గంగిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నూతన డీఈఓ చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ఆర్థిక కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, పీలేరు మండల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ అమర్నాథర్‌రెడ్డి, కలకడ మండలాధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం తల్లి బిడ్డకు క్షేమం

## డాక్టర్ రమేష్‌రెడ్డి



పీలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః

నవజాతి శిశువు సంక్షేమం, తల్లిగర్భస్థ దశ నుంచే మొదలవుతుందని అందుకు గర్భిణీస్త్రీలు విధిగా ఆరోగ్య మెలుకువలు తప్పకుండా పాటించాలి తలపుల పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్‌రెడ్డి గర్భిణీ స్త్రీలకు తెలిపారు. శనివారం తలపుల పీహెచ్‌సీలో నిర్వహించిన ప్రధాన మంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీస్త్రీలకు రక్తపోటు, మధుమేహం, హిమోగ్లోబిన్, బరువు, తదితర వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ, సలహాలతో పాటు సురక్షిత కాన్పు కొరకు ప్రతి నెల ఆసుపత్రిలో ఉచిత ఆరోగ్య పరీక్షలు ఆవశ్యకతను వివరించారు. గర్భిణీస్త్రీలకు రొట్టెలు, పాలు వైద్యులు రమేష్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, కష్ణయ్య, కుసుమ, కుమార్, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు,గర్భిణీస్త్రీలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ర్యాలీ



పీలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః

స్థానిక ఆర్టీసీ డిపో మేనేజరు బండ్లకుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం ఎల్‌బీఎస్ రోడ్డులో రోడ్డు భద్రత నియమాల ప్లకార్డులు చేతపట్టి ఆర్టీసీ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో రోడ్డు భద్రత నినాదాలు చేస్తూ ప్రమాదాలకు డిపో గురికాకుండా ఉండాలని ప్రజలను అప్రమత్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో అసోసియేషన్ నాయకులు పీఎస్ఎం రాజు, సీవి.రమణ, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీరుస్తున్న అన్నదాత చల్లా రాజగోపాల్

## ప్రముఖ పశు వైద్యులు భాస్కర్



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

మాధవ సేవే మానవ సేవ అన్న సంకల్పంతో ప్రొద్దుటూరు పట్టణంలో పేదల ఆకలి తీరుస్తున్న అన్నదాత చల్లా రాజగోపాల్ సేవా స్ఫూర్తి అభినందనీయం అని ప్రముఖ పశు వైద్యులు భాస్కర్ కొనిఆడారు. ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా స్థానిక మైదుకూరు రోడ్డు అన్వర్ హోలు దగ్గర చల్లా రాజగోపాల్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ సంధర్భంగా ఎంతో మంది ఆకలి తీరుస్తున్న చల్లా రాజగోపాల్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిశ్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస యాదవ్, సీతంపల్లి రమణ, బోడెం ప్రసాద్, నల్లం రవిశంకర్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనివాసులు, బీసీ నాయకులు రామచంద్రారాజు, యేసునాథరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థికి గాయం

మైదుకూరు రూరల్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:



కడప జిల్లా మైదుకూరు మండలంలోని పోరుమామిళ్ళ రోడ్డు ఒనిపెంట జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థికి గాయమవడంతో స్థానిక ఉపాధ్యాయులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చదువుతున్న విద్యార్థులు శ్రీనివాసులు అనే విద్యార్థి తోటి విద్యార్థి డి.గురు గణేష్ విద్యార్థితో స్నేహంగా ఉండేవారు. శ్రీని వాస్ అనే విద్యార్థి గురు గణేష్ ఇద్దరు స్కూల్ ఆవరణంలో ఆడుకునే సమయం లో చూసుకోకుండా ప్యాడ్ విసిరివేయడంతో తలకు గాయమైనట్లు గాయం తగిలిన విద్యార్థి తెలిపారు.విద్యార్థితో జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ పై అధికారులతో మాట్లాడించామనీ, ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు.

# ఏపీ విభజన హామీలు ఇప్పుడు గుర్తొచ్చాయా జగన్

## మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ఏనాడు విభజన హామీలపై కేంద్ర ప్రభుత్వంతో ప్రశ్నించని జగన్‌కు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో విభజన హామీలు గురుకువచ్చాయా అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రశ్నించారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా మాజీ ప్రధాని పీవి నరసింహారావు భారతరత్న పురస్కారం రావడం గర్వంగా ఉందని తెలిపారు. అనంతరం సీఎం జగన్ ఢిల్లీ పర్యటనపై ఆయన విమర్శలు గుప్పించారు. కేవలం టిడిపితో బీజేపి పొత్తు వద్దని చెప్పుకొని మోకలిల్లేందుకే జగన్ ఢిల్లీ వెల్లారని విమర్శించారు. ఎన్నికలు దగ్గర పడుతున్నప్పుడే సీఎంకు ప్రత్యేక హోదా గుర్తుకు వచ్చిందా అని నిలదీశారు. జగన్‌పై ఉన్న కేసుల గురించి మాట్లాడడానికి ఢిల్లీకి వెళ్తున్నాడు తప్ప విభజన హామీలు నెరవేర్చాలని ఏనాడు విజ్ఞప్తి చేయలేదన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి, విశాఖపట్నం మెట్రో, తెలంగణ బకాయిలు తదితర విభజన హామీలపై జగన్ ఏనాడు ప్రశ్నించిన పాపాన పోలేదన్నారు. కేవలం రాష్ట్రంలోని సంపదను దాచుకోవడమే తప్ప మరొకటి లేదన్నారు. అవినీతి లంచగొండితనం ఆరాచక పాలన జగన్ ప్రభుత్వాన్నిదన్నారు. అందుకు ఉదాహరణ స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అని స్పష్టం చేశారు. జగన్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని తనపై ఉన్న కేసులకు ఒక్క వాయిదాకు కూడ వెల్లలేదని విమర్శించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టే పార్టీతో కేంద్రం పొత్తు పెట్టుకుంటుందన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అన్ని రంగాలలో రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతొ ప్రజలు గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వద్ది బాలుడు, అమీర్, చౌడం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖ్వాట్రా ట్రూ నాట్ మిషన్‌తో వ్యాధిగ్రస్తులను గుర్తింపు

## మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జమున



మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

క్వాట్రా ట్రూ నాట్ మిషన్‌చే క్షయ వ్యాధిగ్రస్తులను త్వరగా గుర్తించే అవకాశం ఉందని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జమున తెలిపారు. శనివారం జిల్లా ఆసుపత్రి టిబి విభాగంలో నూతన ఖ్వాట్రా నాట్ మేషన్‌ను ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాఉడతూ అదనపు జిల్లా వైద్యాధికారిని అన్నమయ్యజిల్లా డాక్టర్ శైలజ ఆదేశాల క్వాట్రా ట్రూనాట్ మిషన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. క్షయవ్యాధిగ్రస్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు ప్రజలకు అనేక సేవలు అందివ్వడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి మెడికల్ సూపరిడెంట్ పద్మానంజలి దేవి మాట్లాడుతూ ఈ మిషన్ జిల్లా ఆసుపత్రికి రావడం ఎంతో శుభసూచికరం అన్నారు. ఈ మిషన్‌తో ఒక గంటలో నలుగురి క్షయ అనుమానితులకు ఏకకాలంలో క్షయ ఉందా లేదా అని నిర్ధారించవచ్చునని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట జ్వరం, బరువుతగ్గడం ఆకలి మందగించడం వంటి లక్షణలు ఉన్నచో అటువంటి వారు సమీపంలోని ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెడ్‌ఒడిలు డాక్టర్ శివరామక్రిష్ణ, డాక్టర్ బాబు, డాక్టర్ శశికళ, అరుణ, నర్సింగ్ సూపర్‌డెంటెంట్ హెచ్‌నర్సులు, టిబి విభాగం మదనపల్లె సిబ్బంది ప్రభాకర్, శాంతి, జ్ఞానతిలగం, సుశీల, వనజకుమారి, తరుణ్, సునీల పాల్గొన్నారు.

# అతివేగం ప్రమాదకరం

## ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి
## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి
## ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్

బద్వేలు, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వేగాన్ని నియంత్రించుకుని వాహనాలు నడిపినపుడే సురక్షితంగా గమ్యం చేరగలరని కడప ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్ అన్నారు. 35 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బద్వేలు ఎంవీఐ కార్యాలయంలో వీరశేఖర్‌రావు అధ్యక్షతన గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నారు. ప్రతి మండలంలో భద్రతా మాసోత్సవాలపై విద్యార్థులకు, డ్రైవర్లకు ద్విచక్ర వాహన షోరూం యజమానులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మీరా ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా ఉత్సవాల ద్వారా ప్రజలలో అవగాహన తెచ్చేందుకు అనేక కార్యక్రమాల ద్వారా వివరించడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రోడ్డు భద్రతపై అనేక విధాలుగా నిబంధనలు విధించి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకుత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఎక్కడో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ భద్రతా మాసోత్సవాల ద్వారా అవగాహన కల్పించడం వలన కొంతమంది అయినా అతివేగం నియంత్రించుకుని సురక్షిత ప్రయాణాని న్న గమ్యం చేరేలా దృష్టిపెడతారనే ఉద్దేశ్యంతో ప్రబుత్వం ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ లేకుండా బయటకు రాకుడదని, వాహనాలు నడిపే డ్రైవర్ సీటుబెల్టు ధరించి నడపడం వలన ఆ కుటుంబం సురక్షితంగా ఉంటుందన్నారు. నేడు అన్ని ప్రాంతాలలో విశాలమైన రోడ్లు, వేగం పెంచేలా ప్రభుత్వాలు రహదారులు వేసినప్పటికీ నిబంధనల విషయంలో మాత్రం డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించకపోతే జరిగే ప్రమాదాల వలన మరికొన్ని కుటుంబాలకు జీవనాధారం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రామ్ ప్రసాద్, ఆర్టీసీ డిఎం రామసుబ్బయ్య, సీఐ యుగంధర్ , ఎంఈవో చెన్నయ్య తదిరతులు పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా యవత అతివేగాన్ని నియంత్రించుకోవాలని తల్లిదండ్రులను ఇబ్బందులు పెట్టి పెద్దపెద్ద వాహనాలు కొనుగోలు చేసి రోడ్డుపైన ఇష్టానుసారంగా ప్రజలు ఇబ్బందులు పెట్టేలా వాహనాలు నడిపడం వలన ప్రమాదం జరిగితే ఆ కుటుంబం ఎంత దు:ఖానికి గురవుతుందో ఎంతోమందిని చూశామన్నారు. అలాగే హెల్మెట్ ధరించకుండా వేగంగా వాహనాలు నడిపి ఎంతోమంది తలకు తీవ్రగాయాలై ఆసుపత్రికి చనిపోయిన వారు ఉన్నారన్నారు. వీటని దృష్టిలో ఉంచుకుని సురక్షితమైన ప్రయాణాన్ని క్షేమంగా గమ్యం చేరి ఆ కుటుంబం సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ డ్రైవింగ్ స్కూల్ అధినేత కాలువ నాగరాజ, దీపక్ డ్రైవింగ స్కూల్ అధినేత కాలువ చెన్నయ్య, పట్టణంలోని వివిధ వాహనాల షోరూం యజమానులు పట్టణడ్రైవర్లు పాల్గొన్నారు.






# విద్యే ప్రగతికి నాంది

## వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల సిల్వర్ జూబ్లీ వేడుకలు




పీలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః

విద్యే ప్రగతికి సోపానమని విద్య ఉంటేనే దేశాభివద్ధి సాధ్యమని వక్తలు కొనియాడారు. రెండురోజులు పాటు పీలేరు అంగరంగ వైభవంగా వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల సిల్వర్‌జూబ్లీ వేడుకల్లో అతిథులు తెలిపారు. విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి అధ్యక్షతన శుక్ర, శనివారాల్లో జరిగిన వేడుకల్లో అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉన్నతమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యారంగ అభివద్ధికి ప్రోత్సహిస్తోందన్నారు. ఓవైపు ప్రయివేటు కార్పోరేట్ విద్యాసంస్థల్లోను పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్న నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక సమస్యలు ఉన్నా విద్యారంగం అభివద్ధికి దష్టి సారిస్తోందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని వ్యయ ప్రయాసలకు ఓర్చి తమకు నచ్చిన విద్యాసంస్థల్లో చేరుస్తూ వారి బంగారు భవిష్యత్తుకు పాటుపడుతున్నారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. రెండు రోజుల కార్యక్రమాల్లో ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, ఎంవీఐ అధికారిణి విజయకుమారి,,సర్పంచి జీనత్‌షఫీ, అతిథులు పాల్గొని విద్యాసంస్థల అభివద్ధిని కొనియాడారు. రానున్న రోజుల్లో విద్యకు పోటీ ఎక్కువగా ఉంటుందని వక్తలు కొనియాడారు. ఈకార్యక్రమంలో కరెస్పాండెంట్ మాధవి, వీఎస్ఎన్ విద్యాసంస్థల ఉపాధ్యాయ బందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నీటి సమస్యలు గడప గడపకు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలి



కలకడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః

గ్రామాలలో తలెత్తిన నీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దష్టికి వచ్చి మిగిలిన అంశాలను పరిష్కరించాలని ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ ఆదేశించారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. రానున్న వేసవి దష్ట్యా గ్రామాలలో ఉన్న నీటి సమస్యలపై వారం లోపు నివేదిక అందజేయాలని ఆయా కార్యదర్శులను ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను సకాలంలో అందజేయాలని ఏఈ వరప్రసాద్‌ను కోరారు. ఏఓ లావణ్య మాట్లాడుతూ ఆర్‌బీకే ద్వారా ఎరువులు, విత్తనాలు, సబ్సిడీలు అందజేయడం జరుగుతున్నదని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 660 ఎకరాల్లో వేరుసెనగ సాగు చేశారని రైతు భరోసా ద్వారా రూ.4.6 లక్షలు సబ్సిడీతో ఇస్తున్నట్లు తెలిపారు. 502 మంది గర్భవతులకు 10114 మంది కుటుంబాలకు వైద్యశిబిరాల ద్వారా చికిత్సలు చేసినట్లు డాక్టర్‌మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరనాయుడు, ఎంపీటీసీలు ముబారక్ కష్ణారెడ్డి , సర్పంచిలు, విశ్వనాథ రామచంద్ర, ప్రత్యేక ఆహ్వానితులు కిశోర్‌శెట్టి, వెంకటరమనారెడ్డి, ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అరాచక పాలనపై లోకేష్ పూరించిన నాదమే శంఖారావం

పులివెందుల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః



రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాదమే శంఖారావం అని లింగాల మండల టీడీపీ కన్వీనరు యమ్మనూరు విశ్వనాథరెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనతరం వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్‌రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేస్తారన్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని, ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందన్నారు. బాబు హామీ.. భవిష్యత్తుకు హామీలో భాగంగా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారన్నారు. శంఖారావం కార్యక్రమంతో కార్యకర్తలు నేరుగా నారాలోకేష్‌తో తమ అభిప్రాయాలు పంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల రైతు విభాగ అధ్యక్షుడు పెద్దమల్లు రాఘవరెడ్డి, మేకల విజయభాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి గురివిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో బీసీలకు పెద్దపీట

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



బద్వేలు, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనలో బీసీలకు పెద్దపీట వేశారని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డి అన్నారు. తెలుగు దేశం పార్టీ ఆదేశానుసారం జయహో బీసీ కార్యక్రమం బద్వేలు, బద్వేలు మున్సిపాలిటీ, గోపవరం, అట్లూరు, బి.కోడూరు మండలాలలోని బీసీ నాయకుల ఆధ్వర్యంలో వీరారెడ్డి కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ టీడీపీ హయాంలో బీసీలకు ప్రత్యేక స్థానం కల్పించడమే కాకుండా చంద్రబాబు పెద్దపీట వేశారని, వైసీపీలో వారిని అణగదొక్కే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. అనేకమందికి పదవులు ఇవ్వడమే కాకుండా చంద్రబాబు వారిని ప్రత్యేక గుర్తించి బీసీలు పార్టీకి వెన్నెముక అని చెప్పడం జరిగిందన్నారు. దీంతో నేడు జయహో బీసీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తూ చైతన్యం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అభ్యర్థి రోశన్న, జిల్లా అధ్యక్షులు మేకల బాబు, జోనల్-5 కో ఆర్డినేటర్ నరసింహులు కొండయ్య, సింగరయ్య, రమణయ్య, జహంగీర్, మిత్తికాయలరమ, బయ్యన్న, బుర్రి రాజు, మస్తాన్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



మైదుకూరు రూరల్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:

మూదుకూరు మండలంలోని ఆదిరెడ్డి పల్లె పంచాయతి ముసల్ నాయుని పల్లె దగ్గర మైదుకూరు పోరుమామిళ్ళ రహదారిలో ఆంజనేయ స్వామి గుడి సమీప రహదారిపై ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు ఒకరి పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు స్థానికులు తెలిపారు.ప్రమాదంలో అప్పనపల్లి సందీప్ (20) సం",మూడే ఈశ్వర్ నాయక్ (23) సం"వీరి ఇద్దరకీ గాయాలు అయినట్లు ఎద్దులాయపల్లె నందకిషోర్ (18)సం"ఇతడికి మాత్రం సీరియస్ గా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. వెంటనే 108 సిబ్బంది ఈ.ఎం.టి చెన్నారెడ్డి,పైలెట్ రమేష్,ప్రథమిక చికిత్స అనంతరం వీంరిని 108 వాహనంలో ప్రొద్దుటూరు డి.జి హెచ్ కి చేర్చినట్లు సమాచారం తెలియజేశారు.

## దళిత మహిళలపై హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### – ప్రజా సంఘాల డిమాండ్



రాయచోటి, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :

దళిత మహిళలపై హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ ప్లెక్సీ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవిశంకర్, ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు రామాంజినేయులు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డెయ్య, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తపాయి వెంకటేష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, దళిత కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్‌లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ పాలన్నగారిపల్లె సమీపంలో ప్రభుత్వ భూమిని దళిత మహిళా రైతులు సుధామణి, చిన్న రాములమ్మలు సాగు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పట్టాలు మంజూరు చేయాలని రెవెన్యూ సిబ్బందితో పొలం పరిశీలనకు పోయిన నేపథ్యంలో తహశీల్దార్ కనుసనల్లో దళిత మహిళల పట్ల దాడి చేయడం ఏమైనా చర్య అని, దీని వెనకాల రాజకీయ ప్రమేయం ఉందని, చట్ట ప్రకారం తప్పకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని, అలా కానిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాధితురాలు రామాపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే అక్కడ ఉన్న ఎస్ఐ ఇచ్చిన ఫిర్యాదులు కేసు కట్టకుండా వేరొక పద్ధతుల్లో నామమాత్రంగా కేసు కట్టడం తప్పకుండా న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. తహశీల్దార్ రాజకీయ నాయకుల మాటలు విని అసైన్‌మెంట్ కమిటీలో పెట్టిన పేర్లను నిర్ధాక్షణంగా కొట్టివేసి దళిత మహిళలకు తీవ్ర ద్రోహం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా సాగులో ఉన్న దళిత మహిళలకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పట్టాలు ఇవ్వాలని, దాడికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని సహకరించిన తహశీల్దార్‌పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు విజయ, ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర జిల్లా కోశాధికారి టి. శంకరయ్య, బాధిత మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడు అరెస్టు

### నగదు, బంగారు స్వాధీనం



బద్వేలు, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):

పట్టణంలోని గుంతపల్లెకు చెందిన రవి అనే నిందితుడిని బద్వేలు పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో సీఐ యుగంధర్ మాట్లాడుతూ పట్టణంలోని ఎన్‌జీవో కాలనీ రోడ్డు, కొత్త మున్సిపాలిటీ భవనం వద్ద టీషాపు వెనుక తనిఖీ చేయగా రవి అనే నిందితుడిని పట్టుకుని విచారించగా రూ.2,40,000/లు నగదు, 11 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ మధ్య కాలంలో బియ్యం వ్యాపారి దుకాణంలో జరిగిన చోరీలో గాలిపోతు రవి ప్రధాన నిందితుడు. అలాగే మరో కేసులో కూడా రవి ముద్దాయిగా ఉన్నారని, వాటికి సంబంధించిన నగదు, బంగారును స్వాధీనం చేసుకోవడ జరిగిందన్నారు. ఎవరైనా అనుమానితులు, కొత్త వ్యక్తులు తిరుగుతూ కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎస్ఐ సత్యనారాయణ, పలువురు సిబ్బంది ఉన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి వైకాపా పెద్దపీట

### నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

మైనార్టీల సంక్షేమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేసిందని నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శనివారం రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాంను ఆయన మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల కోసం ఏ రాజకీయ పార్టీ, ఏ ప్రభుత్వం చేయని విధంగా వైకాపా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో ఏడుమంది ముస్లిం మైనార్టీలకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చిన ఘనత దక్కిందన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవుల కేటాయింపుల్లో కూడా ముస్లింలకు ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైకాపాను ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. అనంతరం ఛైర్మెన్ షమీంఅస్లాం మాట్లాడుతూ రెండవ పర్యాయం తనకు రాష్ట్ర ఖనిజ సంపద ఛైర్‌పర్సన్‌గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి, ఎంపి మిథున్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి అరాచక పాలనపై లోకేష్ పూరించిన నాధమే శంఖారావం

### తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి



పీలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః

కలికిరి రాష్ట్రంలో జగన్‌రెడ్డి వైసీపీ నాయకులు దౌర్జన్యాలకు అరాచకాలకు వ్యతిరేకంగా టీడీపీ యువనేత నారా లోకేష్ పూరించిన నాదమే శంఖారావం అంటూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఒకపక్క నిరుద్యోగులు, యువతకు ఉద్యోగ అవకాశాలు లేక మరోపక్క నిత్యావసర ధరలు పెంచి పేద కుటుంబాలను పట్టిపీడిస్తుంటే రాష్ట్రంలో ప్రజలకు వారి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా శంఖారావం అనే పేరుతో కీలక ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారన్నారు. రానున్న 2024 ఎన్నికలు దష్టిలో ఉంచుకుని తెదేపా గెలుపే లక్ష్యంగా రాష్ట్రంలో ఈనెల 11 నుంచి 120 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రతిరోజు మూడు నియోజకవర్గాల వారిగా శంఖారావం ద్వారా తెదేపా ప్రకటించిన సూపర్‌సిక్సు పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ ప్రతి ఇంటికి చేరువవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, నిరుద్యోగ యువతీయువకులు సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారికి ఆర్థికంగా, ఉపాధి కల్పించడమే తెదేపా లక్ష్యమని శంఖారావం కార్యక్రమంతో నేరుగా కార్యకర్తలతో కలుసుకుని అభిప్రాయాలను పంచుకుంటారన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ సీపీనేతల అవినీతి అన్యాయాలకు వ్యతిరేకంగా యువగళం పేరుతో 220 రోజులు పాటు3132 కిలోమీటర్లు మేర పాదయాత్ర చేశారని, జగన్‌రెడ్డి ప్రభుత్వానికి బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా యువనేత నారాలోకేష్ భరోసా కల్పించారన్నారు.

## రైళ్ల కోసం వెచ్చించిన 30 లక్షలను తిరిగి మైనార్టీల అభివృద్ధికి అందజేసిన ఎంపి మిథున్‌రెడ్డి

### – అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్



రాయచోటి, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :

రెండు రోజులు పాటు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా ముస్లీంలు మత సామూహిక ప్రార్థనలు (దీనీ ఇజ్‌తిమా) గుంటూరుకు సమీపాన నంబూరు వద్ద భారీ విశాలమైన ప్రదేశంలో ఏర్పాటు చేశారు. ముస్లీంలు సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే ఈ ప్రార్థనలకు ఆ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యేందుకు రాజంపేట పార్లమెంట్ ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్‌ఖాన్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నలుమూలల నుంచి వెళ్లే వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ సమావేశంలో వారితో పాటు మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రహ్మాన్, కౌన్సిలర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాలు వందశాతం లక్ష్యాలు సాధించాలి

### డిపిఎంఓ రియాజ్‌బేగ్



రాయచోటి, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :

పట్టణ ఆరోగ్య కేంద్రాలు వందశాతం లక్ష్యాలు సాధించాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డిపిఎంఓ, హెచ్‌ఎం) డాక్టర్ రియాజ్ బేగ్ అన్నారు. శనివారం ఆయన రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో ఆరోగ్య కేంద్రాన్ని డిఎన్ఎంఓ డాక్టర్ విష్ణుతో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూపిహెచ్‌సిలలో రోజువారి ఓపి సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పని చేయాలని సూచించారు. ప్రతిరోజూ టెలి మెడిసిన్ సేవలు అందించాలని, అర్బన్‌లో వ్యాధి నిరోధక టీకాల ప్రగతి చాలా తక్కువగా జరుగుచున్నదని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసుకొని లక్ష్యాలు అధిగమించాలని ఆదేశించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆసుపత్రి డెవలప్‌మెంట్ సొసైటి కమిటీలు ఉన్నాయని, ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడేను డ్రైడేగా నిర్వహించాలని, వివరాలు యాప్‌లో ఏఎన్ఎం ఆప్డేట్ చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఎండలు పెరుగుతున్న దరిమిలా ప్రజల జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే నెల మార్చి 3వ తేదీన నిర్వహించే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నవీన్, డిఇఓ, సిబ్బంది పాల్గొన్నారు.

## గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులకు ఎమ్మెల్యే కొరముట్ల ఘన స్వాగతం



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా భూపాలపల్లె నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు తిరుమల పాదయాత్ర చేపట్టిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో రైల్వేకోడూరు పరిధిలోని అనంతరాజుపేట పంచాయతి ఉద్యాన కళాశాల ఆవరణం నందు మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి దంపతులకు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, అన్నమయ్యజిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి తదితరులు ఘనంగా గజమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టడం అత్యంత గొప్ప విషయమని, కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఆ దంపతులకు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. కొద్దిసేపు వారితో పాటు పాదయాత్రలో లీనమయ్యారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, రమణారెడ్డి, సర్పంచ్ శివయ్య, శ్రీనివాసులరెడ్డి, డికె మణి, రాజారెడ్డి, రమణారెడ్డి, పర్వత విజయ్‌కుమార్‌రెడ్డి, వైఎస్ కరిముల్లా, వాటర్‌ప్లాంట్ రాజా, వైఎస్ కరిముల్లా, కొప్పల శంకరయ్య పాల్గొన్నారు.

## విద్యార్థిలోని ప్రతిభను వెలికితీయడమే ఇన్‌స్పైర్ లక్ష్యం



బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీయడమే ఇన్‌స్పైర్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ రాజులు పేర్కొన్నారు. శనివారం సెంట్రల్ అబ్జర్వర్ మహిమతో కలిసి వారు ఇన్‌స్పైర్ కార్యక్రమాన్ని ప్రారంభిచార్జు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులకు సమాజానికి అవసరమైన మంచి జీవన విధానానికి కావలసిన సాంకేతికతను అందివ్వాలని కోరారు. గణితము, భౌతిక శాస్త్రము తదితర వైజ్ఞానిక అంశాలను విద్యార్థులు ఇష్టంతో అవలోకనం చేసుకుని ఇలాంటి ఎన్నో ప్రాజెక్టులను స్వయంగా తయారు చేయడానికి సిద్ధపడాలన్నారు. భావితరాల శాస్త్రవేత్తలుగా నిలిచి ప్రపంచ చరిత్రలో భారతదేశ కీర్తికిరీటాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలన్నారు. అలాగే ఒక సాధారణ భారతీయ విద్యార్థి తన స్నేహితులతో కలిసి రూపొందించిన యాప్‌ను దాదాపు 430 కోట్లకు తన జీవితాన్ని ఉన్నత స్థాయికి తీర్చిదిద్దుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో 150 సైన్స్‌ప్రాజెక్టులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు రిజిస్ట్రేషన్ కన్వీనర్ పెంచలయ్య పేర్కొన్నారఈ కార్యక్రమంలో సైన్స్‌ఫెయిన్ కన్వీనర్ వెంకటసుబ్బారెడిడ, వైవీయూ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి, సమగ్ర శిక్ష అధికారులు దశరథరామిరెడ్డి, రమణమూర్తి, ఎంఈవోలు చెన్నయ్య, రఘురాములు, ప్రమీల, సునీల్‌కుమార్, రామచంద్రారెడ్డి ప్రదానో పాధ్యాయులు పెంచలయ్య, వెంకటరామిరెడ్డి, మురళిదేవి, నాగమణి, రాజేశ్వ రి, విజయకుమారి, ఉపాధ్యాయులు చింతరెడ్డి రామచంద్రారెడ్డి, మానుగుంట రవిశంకర్, విజయ్‌కుమార్, శివకుమార్, రమేష్‌రాజా, బాష, కరిముల్లా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక పల్లె పల్లెకు బిజెపి

### అసెంబ్లి ఇన్‌ఛార్జి రమేష్‌నాయుడు



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృతంగా గ్రామాలను పర్యటించి ప్రజలను చైతన్యవంతం చేస్తామని అసెంబ్లి ఇన్‌చార్జి పోతుగుంట రమేష్‌నాయుడు పేర్కొన్నారు. పార్టీ పిలుపు మేరకు శనివారం మండలంలోని పోలి ఎస్‌టికాలని, బోయనపల్లె, ఎంజిపురం, ఎస్‌సి ఎస్టి కాలనీల్లో బిజెపి కరపత్రాలతో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. మోడి అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే బిజెపితోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 21 వేల గ్రామాల్లో పల్లెకు పోదాం కార్యక్రమం జరుగుతుందని, అందులో భాగంగానే రాజంపేట నియోజకవర్గంలో కూడా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. గత పదేళ్లలో దేశంలో మోడి పరిపాలన గురించి ప్రజలకు వివరించి చైతన్యవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి పాపయ్య, బిజెపి ఒబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, రమణయ్య, జికె నాగరాజు, తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయండి




రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఉభయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు పందుగోల మణి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16న జరగబోవు ఎఐటియుసి, సిఐటియు, రైతు సంఘం, ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల ఆద్వర్యంలో జరగబోయే భారత్ బంద్‌లో రైల్వేకోడూరు నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి పల్లెలోను చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు బికెఎం నియోజకవర్గ అధ్యక్షులు రేవూరి శంకరయ్య, చలంపాటి నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హజమాబి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందిస్తాం

### టౌన్ విద్యుత్ శాఖ ఏఈగా ఎస్. రమణ బాధ్యతలు


బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):



ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించే విధంగా కృషిచేస్తామని బద్వేలు టౌన్ విద్యుత్ శాఖ ఏఈ ఎస .రమణ అన్నారు. ఇటీవల గుంటూ రు నుంచి సాధారణ బదిలీపై బద్వేలు టౌన్ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన ఏఈ ఎస్ రమణ మాట్లాడుతూ బద్వేలుటౌన్ పరిధిలో ఎక్కడ కూడా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రజలకు మెరుగై న విద్యుత్ సేవలందించేలా కృషిచేస్తామన్నారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రాబోయే వేసవికాలంలో ఎక్కడ కూడా లో వోల్టే జీ సమస్యల ఏకుండా డిఈఈ సహకారంతో ఆయా ఏరియాలలో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన విద్యుత్

## ఆపదలో ఉన్నవారికి అమృతహస్తం సిఎం సహాయనిధి

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

అకస్మాత్తుగా ఆరోగ్యపరమైన సమస్యలు ఏర్పడి బతుకు దుర్భరమయ్యే పరిస్థితుల్లో చిక్కుకున్న పేదలకు, బడుగు బలహీనవర్గాలకు సిఎం సహాయనిధి అమృతహస్తం లాంటిదని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గంలో నలుగురికి సిఎం సహాయనిధి కింద నిధులు మంజూరు కావడంతో శనివారం తన కార్యాలయంలో చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. నందలూరుకు చెందిన షేక్ జాన్‌బాషాకు లక్ష రూపాయలు, రాజంపేట మండలం నారపురెడ్డిపల్లెకు చెందిన పిండిబోయిన ఈశ్వరమ్మకు 3 లక్షలు, నందలూరు మండలం బి.లక్ష్మీనరసయ్యకు 2 లక్షలు, ఊటుకూరుకు చెందిన మాదవరాజుకు 3 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. సిఎం సహాయనిధి అభాగ్యులకు వరం లాంటిదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎలాంటి ఆర్థిక స్తోమత లేని పేదలకు కార్పొరేట్ వైద్యం కూడా అందుతోందంటే సిఎం సహాయనిధి ద్వారానే సాధ్యమవుతుందన్నారు.కార్యక్రమంలో వైకాపా నేతలు, పిండిబోయిన రాముయాదవ్, మున్సిపల్ కౌన్సిలర్‌లు పసుపులేటి సుధాకర్, శనిశెట్టి నవీన్‌కుమార్, మనుబోలు వెంకటసుబ్బయ్య, పృధ్వీపరెడ్డి, మందరం సుబ్బారెడ్డి, మాదవరాజు, రామ్ నగర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ జలకళ రైతులకు వరం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి





పీలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః

రాష్ట్రంలో సన్న చిన్నకారు రైతులకు వైఎస్సార్ జలకళ, వరం లాంటిదని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం సీఎల్ఆర్‌సీ కార్యాలయంలో పీలేరు, వాల్మీకిపురం పదిమంది రైతులకు మోటార్లు, పైపులు, స్టార్టర్లు మొత్తం ఉచితంగా రైతులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.35.50లక్షల వ్యయంతో రైతులకు ఉచితంగా అందజేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ నందకుమార్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి ,రైతులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం పాటు పడాలి

### డిస్ట్రిక్ గవర్నర్ వాసవియన్ సిల్వర్‌స్టార్ కేసీజీఎఫ్ వెంకటేశ్వరరావు – అమ్మవారిశాలలో వాసవి-వనితా క్లబ్ నూతన కమిటి ప్రమాణ స్వీకారం





బద్వేలు రూరల్, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):

బద్వేలు పట్టణంలో నిరుపేద ఆర్యవైశ్యులకు వాసవి-వనితాక్లబ్ సభ్యులు సేవలందించే విధంగా కృషిచేయాలని డిస్ట్రిక్ గవర్నర్ వాసవియన్ సిల్వర్‌స్టార్ కేసీజీఎఫ్ వెంకటేశ్వరరావు, వైస్ గవర్నర్ ముచ్చర్ల రాధాక్రిష్ణ, రీజయన్ ఛైర్మన్ పబ్బతిగోపాల్, సరస్వతి పథకం ఛైర్మన్ కేవి.సుబ్బారావు, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ జయకుమార్, జిల్లా జాయింట ట్రెజరర్ చాటకొండు వెంకటసుబ్బయ్య ,శ్రేయోభిలాషి ఛైర్మన్ వైభవ్ ప్రసాద్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బెస్తవేముల సునీల్‌కుమార్, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కొండపల్లి సుభాస్ కుమార్‌లతో పాటు పలువురు అన్నారు. శనివారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో వాసవిక్లబ్ అధ్యక్షులు మేధాహల్ బార్గవ్, సెక్రటరీగా పెసల సుధాకర్, ట్రెజరర్‌గా కనమర్లపూటి వినోద్‌కుమార్, వనితాక్లబ్ అధ్యక్షురాలిగా అక్కిశెట్టి జ్యోతిర్మయి, సెక్రటరీగా పబ్బతి శ్రీదేవి, ట్రెజరర్‌గా గొంట్ల కుమారిలు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆర్యవైశ్య వర్తకసంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవితో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు వాసవి- వనితాక్లబ్ సభ్యులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం నూతన కమిటి సభ్యులచేత ప్రమాణస్వీకారం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పలువురు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో గత 10 సంవత్సరాలు పైబడి వాసవి-వనితా క్లబ్ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంలో జిల్లాస్థాయిలో మంచి గుర్తింపు పొందారన్నారు. నూతన కమిటిగా బాధ్యతలు చేపట్టిన కమిటి సభ్యులు కూడా పట్టనంలో నిరుపేద ఆర్యవైశ్యులకు అవసరమైన అన్ని రకాలుగా దాతల సహకారంతో కృషిచేయాలన్నారు. తమ ఒక సంవత్సరం పదవి కాలంలో గతంలో పనిచేసిన వారికంటే మెరుగైన సేవలందించి పట్టణ ప్రజల మన్నన్నలు పొందేలా ఉండాలన్నారు.ముఖ్యంగా బద్వేలు పట్టణంలో పేద ,మధ్యతరగతి వైశ్యులు చాలా మంది ఉన్నారని, గతంలో మాదిరే ఆర్యవైశ్యులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తూ వారు ఆర్థికాభివృద్ధి సాధించేలా చూస్తామన్నారు. అనంతరం వాసవి-వనితాక్లబ్ సభ్యులు పలువురు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో యోగివేమన ఈసీ మెంబర్ కేసి.సుబ్బారావు, కనమర్లపూటి లక్షుమయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ పబ్బతి చంద్రశేఖర్, చక్రఫాణి సత్యనారాయణ, పైడిమర్రి సుదర్శన్, సప్తగిరి సుబ్బారావు తో పాటు పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం, యువజనసంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, వాసవి-వనితా క్లబ్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.